## క్లుప్తంగా

### 17 నెలల వయసులోనే నోబుల్ వరల్డ్ రికార్డు



ఒంగోలు టౌన్: ఆ పాప వయసు 17 నెలలు. అంటే సంవత్సరంన్నర కూడా లేదు. బుడిబుడి అడుగులు వేసే పసిపాప. ఇప్పుడిప్పుడే అమ్మా నాన్నా అని పలికే వయసులోనే ఈ పాప ప్రపంచ రికార్డు సృష్టించింది. ఆ చిన్నారి నోరుతెరిస్తే చాలు టపటపా ఇంగ్లిషు పదాలు చెప్పేస్తుంది. ఈ విషయాన్ని గమనించిన పాప తలిదండ్రులు మరింత శ్రద్ధ చూపెట్టారు. చిన్నారి నోట ఒకటి రెండు కాదు ఏకంగా 650 పదాలను పలకిస్తుంది. 24 వేర్వేరు విభాగాలకు చెందిన కేటగిరికి సంబంధించిన పదాలతో ఆటలాడుకుంటుంది. ఆ పిడుగు పేరు అంబటి ఖశ్వి. తల్లి ప్రణతి, తండ్రి సాయికుమార్. ఒంగోలు నగరంలోని సత్యనారాయణపురంలో నివాసం ఉంటారు. గతంలో ఒక నాలుగేళ్ల చిన్నారి 300 పదాలు మాట్లాడిన రికార్డు ఉంది. అదే ఇప్పటి వరకు వరల్డ్ రికార్డుగా నోబెల్ రికార్డులోకి ఎక్కింది. ఇప్పుడా రికార్డును బద్దలు కొట్టింది ఖశ్వి. మంగళవారం పాప తలిదండ్రులు, తాతా శివాజీ గణేష్, నానమ్మ కోటేశ్వరమ్మలు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇంత చిన్న వయసులోనే అద్భుత మేధస్సును కలిగి ఉండడం చాలా అరుదైన విషయమన్నారు. చిన్నారిలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు.

### గ్రామాభివృద్ధిలో పంచాయతీ అధికారులు కీలకం

మద్దిపాడు: గ్రామ పంచాయతీల పురోగతి సూచికల తయారీ కోసం గ్రామ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఏఎస్ఎంలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీఓ వీ జ్యోతి నిర్వహించారు. కర్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు శిక్షణపొందిన తరువాత గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు చేయాలని తద్వారా గ్రామాలు సుస్థిర అభివృద్ధి సాధించడానికి కృషి చేయాలన్నారు. ఎంపీడీఓ వీ జ్యోతి మాట్లాడుతూ అన్ని శాఖల ద్వారా జరిగిన పురోగతిపై నివేదిక తయారు చేసుకుని ఏఏ రంగాల్లో వెనుక బాటు ఉన్నదో ఆయా రంగాలను సూచికల ఆధారంగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వారి వెంట డిప్యూటీఎంపీడీఓ రఘుబాబు, ఏఓ వరప్రసాద్, ఎంఈఓలు ఎం వీఆర్ ఆంజనేయులు ఎం శ్రీనివాసరావు అధికారులు పాల్గొన్నారు.

### నియోజకవర్గ ఖ్వాజీగా అబ్బాస్

మద్దిపాడు: మండల కేంద్రం మద్దిపాడు గ్రామానికి చెందిన ఎస్‌కే అబ్బాస్ సంతనూతలపాడు నియోజకవర్గ ఖ్వాజీగా నియమితులయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మైనారిటీస్ వెల్ఫేర్ శాఖ ఈమేరకు ఉత్తర్వులు ఇచ్చారు. ఖ్వాజీగా నియోజకవర్గంలోని ముస్లిం, మైనారిటీలకు సంబంధించిన వివాహ సర్టిఫికెట్లు మంజూరు చేయడానికి ఆయనకు అధికారం కల్పించినట్లు తెలిపారు.

### కవితల పోటీలకు ఆహ్వానం

ఒంగోలుమెట్రో: 'ఆత్మశక్తికి అసాధ్యమే లేదు' అనే అంశంపై వచన కవితల పోటీని నిర్వహిస్తున్నట్లు అక్షర సాహితీ సమితి అధ్యక్షుడు ఎం వీఎస్ శాస్త్రి మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. పోటీల్లో వచ్చిన అత్యుత్తమ కవితలను ఎంపిక చేసి ఒక్కో కవితకు రూ.1116 బహుమతిగా ఇస్తారన్నారు. ఆసక్తి ఉన్న కవులు తమ కవితలను ఈనెల 31 లోగా 99484 09528 వాట్సాప్ నంబర్‌కు పంపాలని ప్రకటనలో కోరారు.

### అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఒంగోలు సబర్బన్: ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సీసీఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి మంగళవారం హౌసింగ్ ఫర్ ఆల్ కింద ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలనతో పాటు పలు అంశాలపై వర్చువల్‌గా మాట్లాడారు. వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడంతో పాటు అవసరమైన ల్యాండ్ సేకరణ వివరాలను సమగ్రంగా రూపొందించాలని పేర్కొన్నారు. కాన్ఫరెన్స్‌కు ఒంగోలు కలెక్టరేట్ నుంచి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌తో పాటు డీఆర్వో చిన ఓబులేసు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఆబ్దిక నూతన భవన నిర్మాణానికి విరాళం

ఒంగోలు మెట్రో: బ్రాహ్మణ నూతన ఆబ్దిక భవన నిర్మాణానికి దాతలు విరాళం అందించారు. మంగళవారం ఒంగోలు నగరానికి చెందిన ఘోరకవి సుబ్బారావు, మీనాక్షమ్మ దంపతులు, సంపత్, రంగమ్మ దంపతులు వారి తండ్రి జ్ఞాపకార్థం రూ.1 లక్షను ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ఉపాధ్యక్షుడు మహంకాళి శేషయ్యకు అందించారు. రంగారాయుడు చెరువు దగ్గర ధీరజ్ హాస్పిటల్ ఎదురుగా మున్సిపల్ స్థలంలో నూతన ఆబ్దిక భవనం నిర్మించనున్నామని శేషయ్య తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బ్రాహ్మణ ప్రముఖులు భవన నిర్మాణానికి ముందుకొచ్చి విరాళాలు ఇచ్చి సహకారం అందించాలని ఆయన కోరారు.

# సంక్షేమ పథకాల మహనీయుడు వైఎస్సార్

● నివాళులర్పించిన నియోజకవర్గ ఇన్‌చార్జి రవిబాబు



జిల్లా పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకుడు బ్రహ్మనందరెడి, నాయకులు



మంగమూరులో రోడ్డులో కేక్ కట్ చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి రవిబాబు, బత్తుల, నాయకులు



45వ డివిజన్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



ఉలిచిలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కొత్తపట్నంలో కేక్ కట్ చేస్తున్న చుండూరి రవిబాబు, అంజిరెడ్డి, పార్టీ నాయకులు



కరవదిలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

కొత్తపట్నం: సంక్షేమ పథకాల మహనీయుడు, పేదలపాలిటి పెన్నిధి, పేదల గుండెల్లో నిలిచిన మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని ఒంగోలు నియేజిక వర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కొత్తపట్నంలో వైస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులలర్పించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి పెట్టిన పథకాలు ఆరోగ్యశ్రీ, ఫీజురీయంబర్స్‌మెంట్, రుణమాఫీ ఎన్నో సంక్షేమ పథకాలు బడుగు, బలహీన వర్గాలకు ఉపయోగపడ్డాయన్నారు. తండ్రి బాటలో తనయుడిగా జగన్‌మోహన్‌రెడ్డి కూడా అనేక సంక్షేమ పథకాలు పెట్టారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు, ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి మాట్లాడుతూ చిన్న, సన్నకార రైతులకు ఉచిత కరెంటు, ఉప్పు రైతులకు యూనిట్‌కు రూ.1, ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.2 చేసిన ఘనత వైఎస్సార్‌కు దక్కుతుందన్నారు. అనంతరం కొత్తపట్నం బస్టాండ్ నుంచి రెడ్డిపాలెం వరకు ర్యాలీగా వెళ్లి రెడ్డిపాలెంలో ద్వారం నాగరాజు సొంత ఖర్చులతో నిర్మాణం చేపట్టిన వైఎస్సార్ విగ్రహాన్న రవిబాబు, నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర రైతు విభాగం జోనల్ ప్రెసిడెంట్ ఆళ్లా రవీంద్రరెడ్డి, మాజీ సర్పంచ్ దాచూరి గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు మిట్నసల శాంతారావు, గుడి అరుణ, పురిణి వెంకట్రావు, యు.కోటేశ్వరావు, ఆరిమూళ్ల స్వాతి, కోఆప్షన్ మెంబర్ బాజీ, సర్పంచ్‌లు వి.అనంద్‌రావు, కోడూరి గోపి, పూనూరి మాధవి, కె.జయరావు, కె.సుబ్బరత్నమ్మ, నంబూరి సూర్యనారాయణ, వీరేపల్లి రామచంద్రారెడ్డి, సామంతుల వీరారెడ్డి, ముట్టే కోటేశ్వరరావు, తాటిపర్తి సుబ్బారెడ్డి, తంబి వెంకటేష్, తంబి కాంతారావు, తంబి వెంకటేశ్వర్లు, ఆర్ సుధాకర్‌రెడ్డి, కోడూరి శ్రీను, గొరవరపు శివాజీ. బేల్దారి రాము, తంబి వెంకటేశ్వర్లు, మోటుపల్లి బాబు, దోనె రామ్మోన్‌రెడ్డి, గాలి ముసలారెడ్డి, ఎం.సుధాకర్‌రెడ్డి, తంబి సురేష్, శివారెడ్డి, రామలింగా రెడ్డి, వెంకారెడ్డి, రామకృష్ణారెడ్డి, శైలేష్, పి.జానికి రామిరెడ్డి, ద్వారం మురళీ, ఎ.లక్ష్మీనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, అడిగోపు లక్ష్మినారాయణ, తాతా నాంచార్లు, తాతా శ్రీను, సుబ్రహ్మణ్యం, వెంకటనారాయణ, మల్లికార్జున, బద్దేల ప్రమోద్‌రెడ్డి, వాయల రోశయ్య, కట్టా శ్రీను, సుదర్శ కోటేశ్వరావు, చినిగే బ్రహ్మరెడ్డి, పురిణి బ్రహ్మరెడ్డి,కె. అనిల్, కొక్కిలగడ్డ నాంచార్లు, హేమంత్‌రెడ్డి, పెద్దసింగు వెంకట్రావు, యలగాల ఆదినారాయణ, కె.సంజీవరావు. కరిముల్లా, దొనెంపూడి శ్రీను, నరసింహారావు, జజ్జర సాంబయ్య 15 గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

**ఒంగోలు రూరల్‌లో..**

ఒంగోలు సిటీ: మండల పరిధిలోని కరవది గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి ఆ పార్టీ మండల అధ్యక్షుడు మన్నే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పూలమాలతో ఘననివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, వాసుబాబు, యూత్ అధ్యక్షుడు దార్ల బాబురావు, సర్పంచ్ కోటేశ్వరరావు, బీసీ నాయకులు కోటి వెంకటరావు, మన్నే నరేష్, మిడసల కృష్ణ, అంకారావు, సాగర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఉలిచి గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు మదన్, వేణు, ఎంపీటీసీ శ్రీను, మహేష్, కోటేశ్వరరావు, సామ్యేల్, గూడవల్లి శ్రీను, మురళీ, వినయ్, అనీల్, తదితరులు నివాళులర్పించారు.

# మహానేత వైఎస్సార్ సేవలు మరువలేనివి



చీమకుర్తిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ వెంకాయమ్మ, మాజీ మంత్రి నాగార్జున



మద్దిపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మేరుగు నాగార్జున, నాయకులు



ఎస్ఎన్‌పాడులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ వెంకాయమ్మ, మాజీ మంత్రి నాగార్జున

● గ్రామగ్రామాన వైఎస్సార్ జయంతి వేడుకలు
● చీమకుర్తిలో నివాళులర్పించిన ఎమ్మెల్యే బూచేపల్లి, జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ, ఇన్‌చార్జి నాగార్జున
● సేవా కార్యక్రమాలు చేసిన పార్టీ శ్రేణులు

సంతనూతలపాడు/చీమకుర్తిరూరల్/నాగులుప్పలపాడు/మద్దిపాడు/చీమకుర్తి: ఆరోగ్యశ్రీ ప్రదాత, రైతు బాంధవుడు, అపరభగీరథుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని వైఎస్సార్ సీపీ శ్రేణులు మంగళవారం గ్రామాగ్రామన ఘనంగా జరుపుకున్నారు. రాజశేఖరరెడ్డి పాలనా కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని ప్రకాశం జిల్లా వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి మేరుగు నాగార్జునతో కలిసి చీమకుర్తిలో రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వైఎస్సార్ పాలనలో జరిగిన మేలును గుర్తు చేసుకున్నారు. రాజశేఖరరెడ్డికి మించి ఆయన తనయుడు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించారన్నారు. అందుకే ఇప్పుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఎక్కడ కార్యక్రమాలను నిర్వహించిన అంచనాలకు మించి వస్తున్నారన్నారు. అది చూడలేకనే టీడీపీ నాయకులు కుట్రలకు పాల్పడుతూ జగన్ కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తొలుత చీమకుర్తి పోలీస్ స్టేషన్ వద్దనున్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి గజమాలను వేసి నివాళులర్పించారు. బూచేపల్లి కల్యాణ మండపం ప్రాంగణంలో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహంతో పాటు మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీనగర్‌లోనున్న విగ్రహంతో పాటు ఎస్ఎస్‌పీ కాలనీలోని వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఎస్ఎస్‌పీ కాలనీలోని పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని ప్రజలకు అందించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ చీమకుర్తి పట్టణ అధ్యక్షులు క్రిష్టిపాటి శేఖరరెడ్డి, పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, జెడ్పీటీసీ సభ్యులు వేమా శ్రీనివాసరావు, మండల రూరల్ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, కౌన్సిలర్‌లు బీమన వెంకట్రావు, తప్పెట బాబూరావు, సోమా శేషాద్రి, పాటిబండ్ల గంగయ్య, ఖాజా, బడే అయ్యపరెడ్డి, గోపురపు చంద్ర, మేకల యల్లయ్య, ఆముదాలపల్లి రామబ్రహ్మం, గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, గోపిరెడ్డి ఓబుల్‌రెడ్డి, యెన్నం శేషిరెడ్డి, కుంచాల రాంబాబు, చీదర్ల శేషు, పులి వెంకటరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**ప్రజల గుండెల్లో నిలిచిన వైఎస్సార్: మేరుగు నాగార్జున**

మద్దిపాడు మండలంలో వైఎస్సార్ జయంతి వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 108 ఆరోగ్య శ్రీ కార్యక్రమాల రూపకల్పన చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన వ్యక్తిగా వైఎస్ రాజశేఖరరెడ్డి కీర్తి సంపాదించుకున్నారని అన్నారు. ముందుగా కళాకేంద్రం వద్ద ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, పార్టీ నాయకులు ఎం సంజీవరావు, వాకా కోటిరెడ్డి, మండవ బాల చంద్రమౌళి, మజీద్, కొమ్మూరి సుధాకర్, గుడ్డపాతల రవి, పల్లపాటి అన్వేష్, బొమ్మల రామాంజనేయులు, గద్దె జాలయ్య, కంకణాల సురేష్, ఓబుల రెడ్డి తిప్పారెడ్డి కోటిరెడ్డి ప్రసన్నాంజిరెడ్డి శ్రీరామమూర్తి, శ్రీకాంత్, గంగిరెడ్డి, పైనం ప్రభాకర్, శశి కుమార్, మద్దా లక్ష్మీనారాయణ, వడేల గజేంద్ర, లక్ష్మీనారాయణ ప్రభుదాసు, ఏకుల ఏడుకొండలు, రజని, జయమ్మ, పైనం శ్రీనివాసరావు పలువురు పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు. దొడ్డవరం, వెల్లంపల్లి, ఇనమనమెళ్లూరు, ఏడుగుండ్లపాడు నేలటూరు, తదితర గ్రామాలలో కేక్‌లు కట్ చేసి వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.

**పేదల పెన్నిధి వైఎస్సార్..**

పేద ప్రజలకు అండగా తన పాలన సాగించిన నేతగా పేదల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిన నేత రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ కొమ్మూరి కనకారావు అన్నారు. మండల పార్టీ ఆధ్వర్యంలో నాగులుప్పలపాడు కూడలిలో నిర్వహించిన జయంతి వేడుకలో ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ మందా హెప్సీరాణి వైఎస్సార్ విగ్రహనికి పూలమాలతో నివాళులర్పించి కేక్ కటింగ్ చేశారు. మాచవరం గ్రామంలో ఇనగంటి రమణారెడ్డి, రాపర్ల లో ఢాకా రమణారెడ్డిలు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఒమ్మెవరం గ్రామంలో గండు వెంకట్రావు, గండు హరిబాబు వైఎస్సార్ విగ్రహలకు నివాళులర్పించారు. ఉప్పుగుండూరు గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మాదాసు రాంబాబు, నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనగంటి పిచ్చిరెడ్డి, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు పోలినేని కోటేశ్వరావు, మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, ఉపాధ్యక్షుడు కాటూరి ఆదియ్య, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు ఇమ్మిశెట్టి బాలకృష్ణ, పాదర్తి శివ, పాట్టేటి అశోక్, కాట్రగడ్డ శ్రీను, పాదపవన్, సర్పంచ్‌లు ఘట్టమనేని అశోక్, శీలం రేణుకసురేష్, పాలేరు నాగేశ్వరరావు, కందుల డానియేల్, మద్దిసాని నాగేశ్వరరావు, జెట్టి శ్రీనివాసరావు, తగిరిశ సుబ్బారావు, అత్తంటి యేసు, తోకల శ్రీను, అంజిరెడ్డి, మార్లెళ్ల శ్రీను, కూనం కృష్ణారెడ్డి, ఢాకా రాజీవ్, గోరంట్ల అంజయ్య, పోకూరి హరిబాబు, పోలినేని వెంకట్రావు, నూకతోటి ఆదాం పాల్గొన్నారు. నాగులుప్పలపాడు మండలం కండ్లగుంట గ్రామంలో మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు వైఎస్సార్ యువత ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, అన్నదానం నిర్వహించారు.

సంతనూతలపాడు మండలంలోని పేర్నమిట్ట డౌన్ సెంటర్లోని వైఎస్సార్ కాంస్య విగ్రహానికి దర్శి ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి మేరుగు నాగార్జున, ఇతర నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. సంతనూతలపాడు అసెంబ్లీ మున్సిపల్ విభాగం అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దుంపా రమణమ్మ, మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ బుడంగుంట విజయ, సర్పంచ్ దర్శి నాగమణి, నాయకులు జి.ఓబుల్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు దుంపా యల్లమందారెడ్డి, ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు పి. వెంకటసుబ్బయ్య, నాయకులు కత్తినేని శ్రీనివాస్ రెడ్డి, తేళ్ల అనిల్ కుమార్, సుబ్బారావు కే సుధాకర్ రావు, చిన్న, కాకి రవి, టీ ఏడుకొండలు, వెంకటేశ్వర రెడ్డి, బి.నాగేశ్వరరావు, నారాయణ, సుబ్బారావు, అంజయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

**విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ..**

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా చీమకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు కూనంనేనివారిపాలెం గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలోని 88 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షుడు చీదర్ల శేషు, యర్రగుంట్ల మోహన్, ఏలూరి సురేష్, పులి వెంకారెడ్డి, వేమా గోవింద్, ఎలమంద, శింగయ్య, పేరాబత్తిన పేరయ్య పాల్గొన్నారు. మండలంలోని దేవరపాలెం గ్రామంలో నాయకులు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బూచేపల్లి నాగిరెడ్డి నల్లపు శ్రీనివాసరెడ్డి, వీ సుబ్బారావు, ఎం నరసింహారెడ్డి, కుమ్మిత శేఖర్‌రెడ్డి, పోలంరెడ్డి వెంకారెడ్డి పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



పోతవరంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కనకారావు



కూనంనేనివారిపాలెంలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందిస్తున్న నాయకులు



నాగులుప్పలపాడులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్, నాయకులు



కండ్లగుంటలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

## వర్షం కురిసెను.. నగరం మురిసెను!



రిమ్స్ ఎదురుగా భారీ ఎత్తున మోకాలి లోతు నిలిచిన నీరు

ఒంగోలు సబర్బన్: ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న వర్షం ఒంగోలు నగరంలో మంగళవారం రాత్రి బీభత్సం సష్టించింది. నెల రోజుల నుంచి ఎండలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. రాత్రి 8 గంటల నుంచి ప్రారంభమైన ఈదురు గాలులతో కూడిన వర్షం నగరంలోని దక్షిణ ప్రాంతంలో వర్షం కొంతసేపు కకావికలం చేసింది. రోడ్డు మార్జిన్లలోని షాపుల రేకులు గాలికి లేచిపోయాయి. దక్షిణ బైపాస్‌లోని ఓ ప్రైవేటు వైద్యశాల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయింది. దీంతో నెల్లూరు బస్టాండ్ వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈదురుగాలులతో కూడిన వర్షానికి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో వర్షం ఆగిపోయి రెండు, మూడు గంటలు అయినా విద్యుత్ సరఫరా రాక నానా అవస్థలు పడ్డారు. దక్షిణ బైపాస్‌తో పాటు నగరంలోని శివారు ప్రాంతాలలో విద్యుత్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు.



మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే రోడ్డులో కురుస్తున్న వాన

## నేడు ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

నాగులుప్పలపాడు: వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఈ నెల 9వ తేదిన ఒంగోలు విష్ణుప్రియ కన్వెన్షన్‌లో నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగు నాగార్జున మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పార్టీ జిల్లా పరిశీలకుడు బత్తుల బ్రహ్మనందరెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. సమావేశానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున విచ్చేసి సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

నిడమనూరు: నకిలీ బంగారం విక్రయించి మోసం చేస్తున్న అంతర్ రాష్ట దొంగల ముఠాను నల్లగొండ జిల్లా నిడమనూరు పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం పోలీసుల వివరాల మేరకు.. ఏపీలోని ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం మర్రిచెట్టుపాలెం గ్రామానికి చెందిన పోల నందు, అదే జిల్లా లింగసముద్రం మండలం జంపరోరిపాలెం గ్రామానికి చెందిన నాగలూరి ప్రకాశం కలిసి మే నెలలో నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం గుంటకగూడెం గ్రామానికి చెందిన గుండెబోయిన లక్ష్మమ్మకు బంగారం తక్కువ ధరకు విక్రయిస్తున్నామంటూ నమ్మించి ఆమె వద్ద రూ.3.5 లక్షలు తీసుకుని నకిలీ బంగారం అంటగట్టారు. లక్ష్మమ్మ ఆ బంగారాన్ని నిడమనూరులో ఓ దుకాణాదారుడికి చూపించగా అది నకిలీదని తెలియడంతో పోలీసులను ఆశ్రయించింది. దర్యాప్తులో భాగంగా మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖరరాజు ఆధ్వర్యంలో సీఐడీ సతీష్‌రెడ్డి, ఎస్ఐ ఉప్పు సరేష్, నల్లగొండ సీసీఎస్ పోలీసులు జితేందర్, ఎస్ఐ విజయ్ నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.